క్లుప్తంగా

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న శాంతిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడాకారులకు నవనామీ కన్‌స్ట్రక్షన్ సహకారంతో శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌ఎస్ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, శాంతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చందా సుధాకర్‌రెడ్డి, సభ్యులు జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాస్, పీడీలు ఏసుపాదం, మైసయ్య, ఉపాధ్యాయులు రాఘవారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్, సైదులు, అనీల్‌కుమార్, యాదయ్య తదితరులు ఉన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం



రమేష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 12 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతిపై గుడుగుంట్లపాలెం ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఒగ్గు రమేష్‌ను మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లా వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు అనసూర్య, అన్నపూర్ణ, విజయ, భూదేవమ్మ, అంగన్‌వాడీ టీచరు ఫాతిమా, శ్రీను తదితరులు ఉన్నారు.

శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

హుజూర్‌నగర్ : శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లులకు శిశువుల బరువు పెరుగుట, తక్కువ కావుట వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు గృహ సందర్శనలో భాగంగా బరువు తక్కువ ఉన్న శిశువుల ఇళ్లకు వెళ్లి బరువు పెరిగేందుకు తీసుకోవాల్సిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సోమమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ ఎండీ నసీమా బేగం, సరళకుమారి, ఎండీ షహజీదాబేగం, మాలతి, సావిత్రి, వరలక్ష్మీ, పిల్లల తల్లులు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

కోదాడరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్, వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలుపై ఈ నెల 8న కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే రౌంట్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి రాజకీయ నాయకులు, ప్రజా, సామాజిక సంఘాలు, పట్టణ ప్రముఖులు, విద్యావంతులు, మహిళా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకు పోరాటం చేస్తాం

మోతె : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేవరకు పోరాడుతామని పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) పిలుపు మేరకు ఈ నెల 8న చేపట్టబోయే కార్మికుల సమ్మె నోటీసును కార్మికులతో కలిసి మంగళవారం మోతె మండల కేంద్రంలో ఎంపీడీఓ ఆంజనేయులుకు అందజేశారు. కార్యక్రమంలో బొమ్మగాని వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, పరశురాములు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

8న కార్మికులు బంద్ పాటించాలి

గరిడేపల్లి : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 8న బంద్ పాటించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండ సైదులు, గోపాలకృష్ణ, నర్సయ్య, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఆస్పత్రికి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర నీటి పారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని 100 పడకల ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం సూపరింటెండెంట్, డాక్టర్లు, స్టాఫ్ నర్సులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల సిబ్బంది వివరాలు, ఐపీ, ఓపీ సేవలు, మెడికల్ స్టోర్, ఆహారం, శానిటేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది రోగులకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు. పేదలకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం జరిగితే చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డీసీహెచ్ వెంకటేశ్వర్లు, వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ, జూనియర్ కాలేజీలకు రూ.2 కోట్ల నిధులు

హుజూర్‌నగర్‌లోని డిగ్రీ, జూనియర్ కాలేజీలకు రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని డిగ్రీ, జూనియర్ కాలేజీలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కాలేజీలలో మౌలిక వసతులు, నూతన తరగతి గదులు, ల్యాబ్స్ ఏర్పాటుకు ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీలలోని ఆయా కోర్సుల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహూకరిస్తానని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడంతో వెంటనే విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రియాంక, జూనియర్ కాలేజీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్: వంద పడకల ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

పట్టణంలో టీయూఎఫ్‌ఐడీసీ నిధులు రూ.3 కోట్లతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు 3వ వార్డులో మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన చేశారు. అంతకుముందు క్రైస్తవుల శ్మశాన వాటిక, టౌన్ హాల్, మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 325 మంది లబ్ధిదారులకు మంత్రి ఉత్తమ్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఎమ్మార్పీఎస్ ర్యాలీలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నిబద్ధత గల నాయకుడు మంద కృష్ణ: మంత్రి

హుజూర్‌నగర్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నిబద్ధత గల నాయకుడు అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 30 ఏళ్లుగా నిబద్ధతతో నిస్వార్థంగా ఉద్యమం చేస్తున్న కృష్ణమాదిగకు నా అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. నాయకులు బచ్చలకూరి ప్రసాద్, గల్లా వెంకటేశ్వర్లు, బచ్చలకూరి బాబు, చిలక గురవయ్య కుక్కల వెంకన్న, మంద భిక్షం, బాలచంద్రుడు, రామారావు పాల్గొన్నారు.

ఎల్-33 ఎత్తిపోతల పథకానికి నీటి విడుదల

మునగాల : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం శివారులోని ఎల్- 33 ఎత్తిపోల పథకం ద్వారా సాగు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ చివరి భూములకు సాగునీరు అందేలా అధికారులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి, కొరివి వీరభద్రం, అక్కినేనపల్లి రవి, వెంకన్న పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న జైపాల్‌రెడ్డి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



నేరేడుచర్లలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సైదులు

నేరేడుచర్ల : మండలంలో 44 మంది లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం తహసీల్దార్ సైదులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్ కొణతం చిన వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ తదితరులు ఉన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మఠంపల్లి : గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. మంగళవారం మఠంపల్లిలో నిర్వహించిన ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ఆశ వర్కర్లు సీఐటీయూ యూనియన్‌లో చేరారు. అనంతరం ఆశా వర్కర్ల మండల కమిటీ (సీఐటీయూ యూనియన్ అనుబంధం) ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శిగా కె.వినోద, ఎం.భవాని, ఉపాధ్యక్షురాలిగా బీ.ఝాన్సీ, సహాయ కార్యదర్శిగా బి.రంగమ్మ, కోశాధికారిగా పి.ఉమ,సలహాదారురాలిగా ఫాతిమా, సభ్యులుగా రత్నకుమారి, అరుణ, లక్ష్మి, స్వరాజ్యం, సునీత తదితరులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రస్మియా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గవర్నర్‌కు పుస్తకం బహూకరణ

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మైండ్ పవర్ గేమ్‌లో గిన్నీస్ రికార్డు సాధించిన తాటికొండ వేణుగోపాల్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిశారు. ఈ సందర్భంగా ఆయన ప్రముఖ రచయిత విజయార్కెతో కలిసి రచించిన ।నరేంద్రమోదీ..ప్రైడ్ ఆఫ్ ఇండియా౹పుస్తకాన్ని గవర్నర్‌కు బహూకరించారు. ఈ సందర్భంగా స్థానికంగా వేణుగోపాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తాము రచించిన పీస్ ఆఫ్ మైండ్, ఒత్తిడిని జయించడం౹తదితర వ్యక్తిత్వ వికాస పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ రచయితల కృషిని అభినందిస్తూ సమాజ హితాన్ని కోరుతూ మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించినట్లు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు వేణుగోపాల్‌రెడ్డి

కొనసాగుతున్న 'స్వచ్ఛదనం- పచ్చదనం'



మునగాల : జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణను శుభ్రం చేయిస్తున్న తహసీల్దార్



మఠంపల్లిలో వాటర్ ట్యాంకు వద్ద పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు, సిబ్బంది

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు చౌటపల్లి, మట్టపల్లి, రఘునాథపాలెం, యాతవాకిళ్ల, అల్లీపురం, పెదవీడు తదితర గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, బ్లీచింగ్, క్లోరినేషన్ తదితర పనులు చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శులు క్రాంతి విజయ, మట్టయ్య, లక్ష్మణ్‌నాయక్, ఎం.వెంకటేశ్వర్లు, దేవరకొండ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గరిడేపల్లి : ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దోమల నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ చేపట్టారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, బిల్ కలెక్టర్లు సూదిరెడ్డి నర్సిరెడ్డి, రావుల వెంకన్న, సతీష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మునగాల : స్వచ్ఛదనం- పచ్చదనంలో భాగంగా మంగళవారం మునగాల మండల కేంద్రంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిచ్చిమొక్కలను తొలగించారు. పంచాయతీ కార్యాలయంలో చెత్తచెదారాన్ని శుభ్రం చేశారు. ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి టి.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ



హుజూర్‌నగర్‌లో కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : జనగామ జిల్లా కేంద్రంలో ఓ కేసు విషయంలో టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాద దంపతులైన అమృతారావు, కవితలపై సీఐ తన సిబ్బందితో కలిసి దురుసుగా ప్రవర్తించి వారిపై చేయి చేసుకోవడాన్ని ఖండిస్తూ మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి న్యాయస్థానం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, యాదగిరి, బాలకృష్ణ, అంజయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెంకటేష్, శంకర్, శ్రీను, సురేష్, రమణారెడ్డి, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

మట్టపల్లి వద్ద నిండుగా కృష్ణానది



ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం వద్ద కృష్ణానది నిండుగా ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండడంతో దిగువనున్న పులిచింతల ప్రాజెక్టులోకి వరద నీటిని విడుదల చేశారు. దీంతో పులిచింతల ప్రాజెక్టు వద్ద వరద సుమారు 20టీఎంసీలకు చేరుకుంది. దీంతో బ్యాక్ వాటర్ మట్టపల్లి వద్ద పడవ రేవులో, హైలెవల్ వంతెన వద్ద గల స్నాన ఘట్టాలను ముంచివేసింది. దేవాలయం వద్ద మాత్రం ఇంకా లోతట్టులోనే వరద ప్రవహిస్తోంది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు నదిలోకి దిగొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

నేరేడుచర్ల: చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మాడుగులపల్లి మండలం అబంగాపురం గ్రామానికి చెందిన ఎస్‌కే సోహెల్ జూలై 31న ట్రాక్టర్‌పై నేరేడుచర్ల నుంచి పెన్‌పహాడ్ మండలం అనాజీపురంనకు వెళ్తుండగా పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన సిద్దపంగ నరేష్, పత్తేపురం గ్రామానికి చెందిన సిద్దపంగు అజయ్‌కుమార్ కారులో సోహెల్‌ని వెంబడించి పెంచికల్‌దిన్న గ్రామంలో ట్రాక్టర్‌ను ఆపి అతడిని కొట్టి రూ.20వేలు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కల్లూరు గ్రామ శివారులో నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.9వేలు, కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను హుజూర్‌నగర్ కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమందరాజు

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



కోదాడరూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రాంచందర్‌రావు, అధికారులు, సిబ్బంది



నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు

కోదాడరూరల్ : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను కోదాడ పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాంచందర్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పశువైద్యశాలలో డాక్టర్ పెంటయ్య ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీఓ పాండురంగన్న, ఏపీఓ శానియా, డాక్టర్ మమత, డాక్టర్ హరిత, సిబ్బంది ఉన్నారు.

నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చెర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరితాసైదిరెడ్డి, కమిషనర్ అశోక్‌రెడ్డిలు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు సైదులు, రషీద్‌ఖాన్, నర్సింహారావు, మాధవి, నాగమణి, హఫ్రాన్, వెంకటేశ్వర్లు, భానుమతి, బికోజి, యాదగిరి, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, బాలసాహెబ్, సరస్వతి, వెంకటేశ్వర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లి : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, కోటిరెడ్డి, నరసింహారావు, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను చిలుకూరు మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతయ్య, శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకవీడు : తెలంగాణ సిద్ధాంత కర్త, తొలి, మలిదశ ఉద్యమ సారధి ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను పాలకవీడు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, సిబ్బంది పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి తహసీల్దార్ సంఘమిత్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ మన్సూర్‌అలీ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఆచార్య జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఆంజనేయులు, పంచాయితీ కా ర్యదర్శి టి.చంద్రశేఖర్‌లు, తాడువాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ, పీఆర్ ఏఈ వసంత, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాప య్య, కార్యదర్శి డి.రవినాయక్‌లు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంగన్‌వాడీ సిబ్బంది సంధ్యారాణి, మాణిక్యం, కమ ల, మణె మ్మ, ఎల్లమ్మ, రూప, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, వీపీ ఓలు సామ్రాజ్యం, ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

వారిద్దరూ.. తెలంగాణ గుండెచప్పుడు

కోదాడ : దగాపడ్డ తెలంగాణ విముక్తి కోసం ఒకరు మేధస్సుతో, మరొకరు గళంతో పోరాడిన యోధులు తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్, ప్రజాయుద్ధనౌక గద్దర్‌లని, వారిద్దరూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెచప్పుడని సమాజ అధ్యయన వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని అన్నారు. మంగళవారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో సమాజ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి, గద్దర్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంగారు నాగమణి, పందిరి నాగిరెడ్డి, డీఎన్ స్వామి, రాంపర్తి రామనర్సయ్య, జీఎల్ఎన్ రెడ్డి, వక్కంతుల నరసింహారావు, మల్లయ్య, గంగాధర్‌రావు, జూలూరి వీరభద్రం, ఎస్ఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు



మఠంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..



పాలకవీడులో..



నడిగూడెంలో..



చిలుకూరు : తహసీల్దార్ కార్యాలయంలో



మోతెలో..



మునగాలలో..

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయ్‌నాయక్

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డి. విజయ్‌నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ జిల్లా హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన మన్నెం సోమయ్య ఉద్యోగ విరమణ పొందారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి టి.చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయుడు పిడతల వెంకటేశ్వర్లు ఉన్నారు.

'బేటీ బచావో- బేటీ పడావో'పై విద్యార్థులకు అవగాహన

పాలకవీడు : మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో- బేటీ పడావోపై జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆడపిల్లల రక్షణ, చదువు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు, మహిళలపై హింస, లింగ వివక్ష వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సుజాత, మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, తేజస్విని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సిందూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, సిబ్బంది కిరణ్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలి

మఠంపల్లి : కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఆరాల సైదులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆ పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో డీటీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుండిగాల ఎల్లయ్య, నాయకులు అంజి, జోసు, నరసింహారెడ్డి, కొండలు, సత్తార్, బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.